శతభస్మయోగములు

★

గ్రంథకర్త
శ్రీ కనకదండి సీతారామయ్య

★

ప్రచురణ
కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు,
సంస్కృతాంధ్ర బుక్ డిపో   రాజమండ్రి-1

   వెల 6-00

విషయ సూచిక

దీనియొక్క యుపయోగములు
మరియొకక్రమము
దీనియుపయోగములు వాడుక్రమము
మోతాదుక్రమము
అశుద్ధభస్మదోషములు
యిందుకు విరుగుళ్లు
అనుపానములు
తాళకభస్మము
తాళకభస్మము రెండవమాదిరి
తాళకభస్మముయొక్క గుణము
అశుద్ధతాళక భస్మదోషములు
తాళకభస్మముకు విరుగుళ్లు
ఉక్కుభస్మము
ఉక్కుభస్మముయొక్క గుణము
వాడుక్రమము
పగడభస్మము
ఈ భస్మముయొక్క యుపయోగములు
ఈ భస్మమువల్ల పోవు రోగములు
ఈ భస్మము వాడు క్రమము
గరుడగంధకభస్మము

VIII

శతభస్మ యోగములు

మొదటి ప్రకరణము

నల్లసీస భస్మము

ఒక మోపెడు వావిలాకు తీసుకువచ్చి పెద్దదిగా వెడల్పుగా యుండె గోనెపట్టలో పరచి నల్లసీసపుముక్కలు పరహాయెత్తుగా చిన్న చిన్నముక్కలుగా పరచి పయిన వావిలాకు పరచి దానిపయిన వంగము ముక్కలు పరచేది ఈ ప్రకారం కావలసినట్టుకుపరచి గోనెపట్టను గట్టిగాచుట్టి ఏడుపిడకలతో పుటంపెట్టి చల్లారినతరువాత యెత్తి మెల్లిగా బొడిదనంతయు తీసవేసి కత్తితో సీసపుముక్కలను మెల్లగా యెత్తుకునేది తరువాత ఖల్వములోపెట్టి నూరుకోవలయును ఈ భస్మము తెల్లగా యుండును అనుపానవిశేషములతో వాడితే సీతమునుహరించి జ్వరము సన్నిదోషమును పోగొట్టి శరీరము వేడికలుగజేయును అల్లపురసము తేనె పటికతో మిశ్రమనుచేసి పుచ్చుకుంటే మూత్రరోగము హరించును

త్రివంగ భస్మము

శుద్ధిచేసిన నల్లసీసము శుద్ధిచేసిన తగరము శుద్ధిచేసిన నాగము సమాంశముగా ఈమూడున్ను ఒకచట్టిలోవేసి కరగించి కరుగుసమయములో కొద్దిగా [బంగియాకు] లేక బంతియాకు కొంచెముకొంచెముగావేస్తూ కలియపెట్టవలెను తరువాత దానిని యెత్తుకొని బంగియాకుపసరుతో మూడుఝాములు మర్దనాచేయవలయును అట్లుచేసినబంగారు ఛాయగా భస్మము తయారుఅగును ఈ త్రివంగభస్మము అన్నిరుగ్మతలకు వాడుకోవలయును యిది సంకటరోగములను బాగుగా హరింపచేయును

వంగభస్మము

ప్రశస్తమైనవంగం తీసుకువచ్చి శుద్ధిచేసి శుద్ధిచేసినరేకుల వయి కఫరినూరి లేపనముచేసి యంటించి అగ్నిలోకాచిన తగరము భస్మమగును లేక తగరమును పెంకులో వోసి కరగించి అందు అమరసిల గంధకమును శాకమును సూరేకారమును సమభాగములుగా చూర్ణముచేసి కొంచెము కొంచెముగ వేయుచు వేపకర్రతో వేయింపుచుండిన తగరము భస్మమగును.

౬వ మాదిరి

శుద్ధిచేయబడిన తగరమును వెండలోపాత్ర [illegible] యందు త్రోణి చూర్ణముపైచి [illegible] పుటము పెట్టిన భస్మమగును దానిని నిమ్మపండ్లరసముతో నూరి మూడు గజపుటంబులిడిన సింధూరించును

౭వ మాదిరి

శుద్ధతగరపు రేకులవయిన కపరి నూరి లేపనముచేసి అగ్నిలో కాచిన తగరము భస్మమగును

వంగభస్మ గుణము

యిది చేదుగ వుప్పగ నుండునదయేగాక పాండు క్రిమి వాతము హరింపచేయునదిగా శేఖనకారి [illegible] కారిగ సర్వమేహవ్రణముల బోశకచునదిగా నుండును

౮వ మాదిరి

సర్వమేహములను పైత్యములను హరించును [illegible] వష్ణము ప్రమేహము సెగరోగము తాపము [illegible] క్రిమి రోగము పరిహరింపచేయును మిక్కిలి వీర్యవృద్ధి [illegible] భ్రమ, కఫము, క్షయరోగము, శ్వాస శూల వసనము

ప్రదరరోగము వీనిని పోగొట్టును ఆయుర్వృద్ధి బలము వీర్యము కామము అగ్నిదీప్తి బుద్ధిబలము ధాతు స్థైర్యము వీనిని కలుగజేయును

అశుద్ధ భస్మసేవనవలన గలుగురోగములు

వాంతి భ్రాంతి శుక్లనాశనము తాపము గుల్మము పృష్ఠశూల గుల్మము పాండువు ప్రమేహము పొక్కులు వాతము రక్తవికారము కామక్షయము మొదలగు ననేక మహారోగములు గలుగును

దోషయుక్తంబగుభస్మము వల్ల కల్గినవికారమునకు విరుగుళ్లు

ఒడ్డివేరుచెక్క చూర్ణములో సమముగ కలకండ గలిపి పూటకు వేడయెత్తు చొప్పున ప్రొద్దుటిపూటను 10 15 దినములు పుచ్చుకొనవలెను

2వ మాదిరి

కాటికాయ పుసరికాయ కరక్కాయ పిప్పళ్లు వీనిచూర్ణము పైనచెప్పిన విధమున సేవించవలయును

వంగభస్మము మోతాదు

పూటకు ఒకటిమొదలు యెనిమిది గురిగింజల యెత్తువరకు వాడవచ్చును.

అనుపానములు ఫలితములు

పచ్చకర్పూరముతో సేవించిన నోటి దుర్గంధము పోవును అవుపాలతోగాని జాజికాయతోగాని సేవించిన వీర్యవృద్ధి గలుగును ప్రమేహమందు తులసిరసముతోడను గుల్మము ప్లీహ వీనియందు వెలిగారతారసముతోడను వాం దువునందు అవునేతితోడను పూర్ధ్వక్వాపరత్తము వీని యందు వసపుచూర్ణముతోడను పైత్యమునందు కర్పూర తోడను సేవించవలయును.

తేనెతో సేవించిన బలము గలుగును కస్తూరితోగాని తమలపాకుతోగాని సేవించిన వీర్యస్తంభన గలుగును పొగలచూర్ణముచే సేవించిన అజీర్ణమును వెల్లుల్లిరసముతో సేవించిన అస్తిగతజ్వరమును వావిలిఆకురసముతో సేవించిన కుష్ఠురోగమును మజ్జిగతో సేవించిన వాత గుల్మరోగములు ఉత్తరేణి సమూలముతో సేవించిన శిరోరోగమును జాజికాయ జాపత్రి లవంగములు సముదాయ చూర్ణముతో సేవించిన ధాతుదోషమును జాజికాయ పెన్నేరుగడ్డ సముదాయచూర్ణముతో సేవించిన నడుమునొప్పియు హరించును.

పథ్యము

ఆవ గుమ్మడి, ఉలవలు, నూనె, కోడిమాంసము.

పచ్చిచేపలు తదితరమాంసములును వర్జింప వలయును బచ్చలకూర వాడకూడదు

నల్లసీసభస్మము ౨వ ప్రకారము

నల్లసీసమును కరగించి యిప్పనూనెలో (పదకొండు) మార్లు బోసిన శుద్ధియగును తరువాత దీనిని చింతాకులాగున పలుచగా రేకుయచేసి రేకుగట్టినిబట్టి ఫలము వంగము రేకులకు వరహాయెత్తు వీర్యనల్లతులంఆకు రసముతో మర్దించి వంగరేకునకు దళముగాపూసి అరనిచ్చి చిన్నప్రమ్మిదలో బెట్టి సంపుటముజేసి శీలమన్నుయిచ్చి ౧౦౦ పిడకలతో పుటంవేసిన భస్మమగును

ఈ భస్మము ఖల్వములోనుంచి నిమ్మపులుసుతో మర్దించి బిళ్లచేసి ఎండబెట్టి ప్రమ్మిదలోవుంచి శీలమన్నుయిచ్చి ౨౫ యిరువైఐదు పిడకలతో పుటంవేసిన భస్మము అగును

నాగభస్మము

శుద్ధిచేసి నాగం పలుచగా రేకుగాకొట్టి సవ్వీరం తంతు పాషాణము, పూరం యివి వుమ్మెత్త రసముతో మర్దించి నాగమునకు కవచమిచ్చి ప్రమ్మిదలోవుంచి శీలమన్నుయిచ్చి గజపుటంబిడిన భస్మమగును

2వ నాగభస్మము

తాళకమున్ను ఆదొండాకు పసరతో మర్దించి వక ఫలము నాగానికి లేపనముచేసి యెండించి ప్రమిదలోవుంచి చీలమన్నుయిచ్చి యాభై పిడకలతో పుటంవేసిన భస్మీక రించును

ఉపయోగము

ఈ భస్మము నెయ్యి తేనె వెన్న ఈఅనుపానము లతో పుచ్చుకున్న మూలరోగములు నాభిపుండు పసిమి రోగములు మొదలయినవి మాను

మరియొక క్రమము

నాగము యిప్పనూనెలో పదకొండు మార్లు కరగించిన శుద్ధి యగును యిట్లుచేసినది తీర్లచేసుకొని నల్లేరుప్రేళ్ల ఎట్టతో తవళయిచ్చి మందిగయందుంచి చీలమన్నుయిచ్చి ముప్పది పిడకలతో పుటంవేస్తే భస్మమగును ఈభస్మము నకలజనులకు యుపయోగపడును

ఉపయోగములు వాడుక్రమము

ఈ భస్మము మేహశాంతియు చలువయును చేయును శ్వాస గ్రహణి భగందరము దాహము పాండువు క్రిమి రోగము క్షయ, గుల్మ భ్రమ కఫము మూలవ్యాధి,

వాతము, అగ్నిమాంద్యము, శూల ప్రమేహము వీనిని పోగొట్టును వీర్యవృద్ధి చేయును మిక్కిలి బలముచేయును ఆయురారోగ్యమునిచ్చును అకాలమృత్యువును సర్వరోగము లను పోగొట్టును

మోతాదు క్రమము

మోతాదు పూట 2 మొదలు 8 గురివింతగింజలయెత్తు వరకు అశుద్ధ భస్మదోషములు కుష్ఠు గుల్మము వాంతులు, అరుచి క్షయ కఫము రక్తవికారము మూత్రకృచ్ఛ్రము జ్వరము అశ్మరి శూల భగంధము ఎక్కువాతము వీనిని పుట్టించును ఇందుకు విరుగుడు 22 వస కరక్కాయ కలకండ ఒక్కొక్క దినుసు నుసూయి చేదెత్తు చొప్పున నీళ్లతోనూరి పది పండ్రెండ్లు దినములు పునయంపూట పుచ్చుకొన్న దోషము నివృత్తించును

అనుపానములు

దీనిని కలగండతో సేవించిన పైత్యము వాతము అనొప్పి నేత్రరోగము శుక్లదోషము పరివరింతలు తాపము, వీనిని వారించును రుచిగలుగును వీర్యవృద్ధి చేయును తక్కినరోగములకు తగిన అనుపానములతో వాడవలయును

3

తాళక భస్మము

తాళకము మూడుతులములు తీసుకవచ్చి ఒక చట్టిలో బోసి పొయ్యిమీద పెట్టి వేపాకుదంచి రసముతీసి ఎనిమిది ఝాములు చురకిచ్చేది తర్వాత నిమ్మపండ్ల రసముతో మర్దించి బిళ్లచేసి ఎండలోపెట్టి ఎండినతరువాత ప్రమిదలో వుంచి శీలమన్నుయిచ్చి పుటంవేసి ఎత్తుకనేది తరువాత వేపాకునూరి, కవచమిచ్చి ఎండబెట్టి శీలమన్నుయిచ్చి 16 పిడకలతో పుటంవేసేది భస్మమవును

తాళకభస్మము రెండవమాదిరి

శుద్ధిచేసిన తాళకమును రేకులుగా నొలచి గలిజేరు రసములో నొకదినము మర్దించి యుండచేసి యెండించి దానిని క్రిందివలె చిన్నవి నోరుగల మంచిపాత్రలో నుంచి దాని కంఠమువరకు గలిజేరు రసముపోసి దానిపై మూ[illegible] [illegible] అహోరాత్రము [illegible] పొయ్యిపైన నుంచి క్రమాగ్నులతో నెరతెగక వండినతాళకము స్వచ్ఛమైన భస్మం యగును

తాళకభస్మముయొక్క గుణము

తాళకభస్మం గురించియెత్తు [illegible] తో సేవించిన ఎర్నతో [illegible] మూలను నాశనముచేయు ను

మఱియు కఫమును మేహమును హరించును మనో వికారము నిచ్చును శ్లేష్మము వాతము విషము రక్త దోషము ఘాతదోషము వీనిని హరింపజేయుటయేగాక అగ్నిదీపనము గలుగంజేసి శిలపీడను పోకడచునదిగను స్నిగ్ధముగను సష్టముగను కారముగ లేఖనకారిగ కుష్టువు లను హరింప చేయునదిగ యుండును

అపక్వ తాళకభస్మ దోషము

ఆయువును క్షీణింపజేయుటయేగాక కఫము వాయు మేహం శరీరతాపం స్ఫోటకమువలె వళ్లంతయు పొక్కుట అంగసంకోచము వీనిని గలుగంజేయును కావున దానిని బాగుగా తయారు చేసుకోవలయును

తాళకభస్మమునకు విరుగుళ్లు

నీటిపిప్పళిలకు అనగా దొగ్గినలకు రెండు మిరియాలు వేసి కాచిన కషాయము దీనిచే వంగము భస్మము ఎను

తుత్తు భస్మము

పదిహేనుతులముల పుక్కపొడి తీసుకొనివచ్చి తెల్లటి పింగాణీలోవుంచి దానినిండుగా తెల్లతిర్లేడుపాలుపోసి యిరువది దినములు ఎండలో పెటిన తెలుపు సున్నముగు

ఈ భస్మము సకల ప్రయోగములయందు వాడుకోవచ్చును
ఉక్కు భస్మముయొక్క గుణములు

రక్తమును శుభ్రపరచును క్రొత్తరక్తమును పుట్టించును పొట్టకు బలమునిచ్చును జఠరాగ్ని వృద్ధిచేయును సర్ప విషము పాండువు మూలవ్యాధి గ్రహణి జ్వరము కఫము దగ్గు శ్వాస ఉబ్బు ప్రమేహము గుల్మము ప్లీహ, క్షీణత్వము పైత్యరోగము శరీర స్థౌల్యము మూడిమి నేత్రరోగము అమ్లవాతము మహాకుష్టములు శ్వేతకుష్టము రక్తవికారము మొదలుగు అనేక రోగములను హరించి ఆయుర్వృద్ధి బలము వీర్యము కాంతి వీనిని కలుగజేయును

వాడు క్రమము

పూటకు గింజయెత్తు మొదలు ఆరుగింజలయెత్తువరకు దీనిని వాడవలయును ఇది సేవించు దినములలో స్త్రీ సాంగత్యము అతివ్యాయామము ఎండకుతిరుగుట చింత అతిఆలోచన పులుసు వీనిని వర్జింపవలయును

పగడ భస్మము

పగడములు పలుకులుగా చేసి పుల్లటిపెరుగులో పర దినంపూరనిచ్చి మరునాటి దినం కడిగివేసి ఎండబెట్టి ఎర

చట్టిలో వాకుడుపమూలం వలియగొట్టి చట్టిలో నగముమట్టుకు బోసి దీనిపయిన పదవృతునకలను బోసి వాకుడువేపి శీలమన్ను యిచ్చి మూరెడుపుటంబెట్టిన భస్మమగును

ఈ భస్మముయొక్క ఉపయోగములు

ఈ భస్మము నేయితోగాని తేనెతోగాని, పుచ్చు కుంచే దగ్గుమానును వాకుడు చూర్ణముతో పుచ్చుకుంచే మేహదగ్గులు మానును తాళిసపత్రిచూర్ణముతో పుచ్చుకుంచే రాంతులు కడుపులో మంటలు పిత్తవాయువులు మానును

ఈ భస్మమువల్ల పోవురోగములు

శైత్యము శ్లేష్మము అగ్నిమాంద్యము దగ్గు, మేహకారకము మేహవాతము సినివి హరించును త్రిదోష ముల నడంచును వీర్యవృద్ధి బలము దేహపుష్టి చేయును అతిమూత్రము రక్తము స్రవించెడు మూలవ్యాధి క్షయ, పొట్టలోని వాతము క్రిమిరోగము వీనిని హరించును హృదయమునకు పొట్టకు బలము చేయును

ఈ భస్మము వాడు క్రమము

మోతాదు పూటకు (రెండు) మొదలు (నాల్గు) గురిగింజలయెత్తు చొప్పున దినమునకు రెండుపూటల్లు వియ్య

వగుసు పట్టిది సేవించిన నాలుక కొక్కుమ కొంతిచూర్ణము శీలకర్రచూర్ణము వెన్న తేనె మొదలగువానిలో దేదో నయిన కలిపి పుచ్చుకొనవలయును వెయ్య తేనె కలకండ పీనిని సమభాగములుగా గ్రహించి ఆవుపాలతో పుచ్చు కొనిన దోషయుక్తప్రవాళ (పగడ) భస్మసేవవలన గలిగిన వికారములు నివృత్తించును

గరుడగంధక భస్మము

గంధకము ఖల్వములో నుంచి దుష్టపాకుంఎముతో మర్దించి బిళ్లచేసి ప్రమిదలోవుంచి గట్టిగా చీలమన్నుయిచ్చి యెండువిడకలతో పుటంవేసిన (2) భస్మమగును మరిన్ని పల్లముక్కుఆకురసముతో మర్దించి పుటము వేసినయెడల భస్మమగును

తామ్రభస్మము

తామ్రము పలుచగా చింతాకులవలె రేకులుగొట్టి పొగాకు సమూలము దంచి రసముదీసి రేకులను కాల్చుతూ యిందులో ముంచవలయును యిట్లు కొన్నిమార్లు ముంచి మూడుతులముల తామ్రరేకుకు ఆరుశేర్ల పొగాకురసము ఒక పిడతలో పోసి పయిన రేకులనుంచి పొయ్యమీదపెట్టి మంట పేయవలయును రసములో వండినతరువాత యెత్తి

కాని వామిటివేళ్ల పట్టికాటుక వలెనూరి కొబ్బరికాయయం
ముద్దచేసి ఈ ముద్ద మూసగాచేసి తామ్రరేకునువుంచి కొ
చెము తులంవేసి మూస మూతమూసి చీలమన్ను గట్టిగ
యిచ్చి 14 పిడకలతో పుటంవేసిన భస్మమగును

తామ్రభస్మము రెండవక్రమము

తామ్రమును శుద్ధిచేసుకొన్నందున యా తామ్రమునకు
సమముగా రసములు గంధకము సంగ్రహాపరచి జిల్లేడి
పాలతోనూరి యా రేకుపై పట్టించి పుటంబిడిన తామ్రభస్మ
అగును ఆ తామ్రభస్మమును పంచామృతములతో మర్దిం
మూడుపుటంబులిడిన అందలి అష్టవిధదోషములు హరిం
స్వచ్ఛమైన తామ్రమగును

తామ్రభస్మ గుణము

యిది వగరుగ మధురముగ కషాయముగ తేఖ
కారిగ లఘువుగ విషపాకము గలదిగ విరోచనకారిగ
శీతకారిగ కఫ పిత్తరోగములను హరింపచేయునది
మందు తామ్రమును యుక్తానుపానముతో సేవించిన యడ్ల
జ్వరము, పీత కుష్టువు పాండువు శూల మేహము
గుదరోగము, వాతము, స్థౌల్యరోగము, మందిమి, అగ్ని

మాంద్యము అనువాటిని నివారింపజేయుటయేగాక ఒక సం
వత్సరము సేవించిన సంధ్వత్వముగూడ పోవును

దీనివలన హరించు వ్యాధులు

విరోచనములు దగ్గు శూల గుల్మము పాండువు పరిణామశూల క్రిమిరోగములు కడుపులోబల్ల కష్ఠవు ఉదరరోగము పలువిధములగు వ్రణములు శ్లేష్మము వాతము జ్వరము వాంతి మూలవ్యాధి, ప్రమేహము, శిరోరోగము ఎక్కిళ్లు, శ్వాస కాసలు వాపు చంద్ర, భ్రమ మూర్ఛ అతిసారము క్షయ మొదలగు అనేక అసాధ్య రోగములు హరించును అగ్నిదీప్తి ఆరోగ్యము నిచ్చును

మోతాదు క్రమము

ఒకటి మొదలు మూడుగింజల యెత్తుపరకు వాడ వలయును

అశుద్ధ భస్మ దోషగుణములు

వమనము, విరోచనము మూర్ఛభ్రమ మేహము, దేహము దోషవండు పగిలినట్లు పగులుట శుక్లక్షయము, దౌర్బల్యము, పీటిని కలుగజేసి ఆయుక్షీణముచేయును

యుండుట విరుగుళ్లు

అడవిధాన్యము నివ్వరిధాన్యము యొక్క నియ్యము. తలకంత సమముగా నీళ్లతోనూరి ప్రాతఃకాలమున మూడు దినములు సేవించినను శుద్ధగంధములను కొన్నిరసములు సేవించినను తామ్రదోషము నివృత్తించును తామ్రభస్మమును గ్రీష్మ శరదృతువులయందు పుచ్చుకొనగూడదు

వెండిభస్మము (లేక) రజితభస్మము

వెండి పలుచని రేకులుగకొట్టించి పొగడపూల రసముతో వెండి రేకులను కొలిమినిప్పులో పలుమార్లుకాచి యిరువదియొక్కసారి పొగడపూలరసముచేసిన పెట్టియోను తరువాత హేమాక్షికము ఇంగ్లీకమును చేర్చి నిమ్మపుసముతో మర్దించి వెండి రేకులకు పట్టించి పలుచగాయుండే ప్రమిద్ద దలో వుంచి చిలమన్నుయిచ్చి నలుబది పిడకలతో పుటం వేసిన చల్లారిన తరువాత తిరుగ పైన మందుసుపూసి యిరువదిఅయిదు పిడకలతో పుటంబెడితే భస్మమగును

రెండవ ప్రకరణము

శుద్ధిచేసిన సన్నని వెండిరేకులపై హేమాక్షికమును చనుపాలతో మెత్తగనూరి పలుమారు బూసి యెండించి వజ్ర మూసలో నుంచి ఏడు పిడకలతో గజపుటంబిడిన వెండి భస్మ మగు లేక బంగారువలె పుటంబిడినను వెండిభస్మమగును.

4

రజిత సింధూరము

రజతభస్మమునకు సమముగా శుద్ధిచేసిన ఇంగ్లీకము చేర్చి తుమ్మచెక్క కషాయము ఉల్లేదుపాలు మర్రిపాలు హంసపాదియాకురసము దూలగొండివేళ్ళరసము వెల్లుల్లిరసము అనువానిలో ప్రతిదానిచే నొక్కొక్క దినము చొప్పున మర్దించి ఏడు గజపుటంబులిడిన రజతభస్మము సిందూరించును

రజితభస్మమువల్ల ఉపయోగములు

కాంతి బుద్ధిస్మృతి ఆరోగ్యము కామము ధాతుసౌమ్యత దేహపుష్టి బలము వీర్యవృద్ధి వీనిని కలుగ చేయును త్రిదోషములు జ్వరము మేహము కాస శ్వాస క్షయ పాండురోగము పైత్య కఫరోగములు ఉదరరోగములు మూత్రవ్యాధులు, శూల మొదలగు సమస్తరోగములను హరించును విరోచనముచేయును చలువచేయును మున్నిమి, దోషయుక్త విషమరోగములు శోషవలము పిత్తవాతము గుల్మము శ్లేష్మము విషబాధ ప్రమేహము వాపు ప్లీహ యకృత్తు అనగా కార్జము [లివర్] యొక్క రోగవికారము శీతత్వము గాయము వీనిని ఈ భస్మసేవవలన అవస్యమునోగొట్టును తప్పక

ఈభస్మము వాడు క్రమము

మోతాదు పూటకు రెండు మొదలు నాలుగు గురిగింజలయెత్తు అవువెన్న మొదలగు అనుపానములతో పుచ్చుకొనదగియుండును ఈభస్మము తెల్లగురిగింజయెత్తు సున్నములోగాని నెయ్యిలోగాని పుచ్చుకుంటే ప్రమేహములు స్త్రీమేహములు పుష్టవాయువులు బహుమూత్రములు మానును తేనెతోపుచ్చుకంటే మేహవాయువులు హరించును లేహ్యములచేసి పుచ్చుకుంటే ఇంకా అనేకరోగములు మానును

అశుద్ధభస్మసేవవలన గలుగు దోషములు

జ్వరము తాపము దేహదుర్గంధము శుక్లక్షయము దౌర్బల్యము వీర్యహాని రోగప్రాబల్యము మొదలగుదుర్గుణములు గలుగును

రోగానుగుణ్య అనుపానములు

శోషమునకు పంచదార పైత్యమునకు త్రిఫలచూర్ణము, ప్రమేహమునకు త్రిసుగంధచూర్ణము గుల్మములకు సర్జక్షారము కాసశ్వాసములకు త్రికటుకచూర్ణము అర్ధసరపాలు రసములో కలిపియును క్షాళకు గంటిభారంగి శొంఠియును,

క్షయకు సిలాజిత్తుయును కార్శ్యరోగము [చిక్కుట] నకు మాంసరసము లేక అవుపాలతోనున్న ప్లీహా అనగా పల్లదబ్బ రోగము త్రిఫలచూర్ణం ఎప్పట్లచూర్ణమును ఉబ్బు రోగమునకు గలిజేరురసమును పాండురోగమునకు మాండూరమును నవీనలితము (శరీరము ముడుతలు [illegible] వెంట్రుకలు నెరయుట) మొదలగు వాటికి నేతితో సేవించవలయును యిట్లు రోగములయొక్క అంతు తెలుసుకొని అనుపానముల గుర్తెరిగి వాడుకోవలయును

స్వర్ణ భస్మము

స్వర్ణపు రేకులకు కాంతిరాంబి నిమ్మపులుసుతో మర్ధించి స్వర్ణపు రేకులకు పట్టించి ఈ ప్రకారం యేడుమార్లు కాచితే శుద్ధియౌను.

ఈ రేకులకు ఎర్రగావుండే ముండ్లగోటకూర నూరి ఈ ముద్దను స్వర్ణపురేకులకు కవచమిచ్చి సీలమన్నుయిచ్చి గజపుటంవేసేది భస్మమగును

స్వర్ణభస్మము రెండవక్రమము

శుద్ధిచేసిన బంగారము రేకులు చేయించి సన్నముగ టంకపు రేకులవలె సూక్ష్మముగా కత్తిరించి దానికి నాలుగవ

భాగము రసభస్మమునుచేర్చి నిమ్మపండ్లరసముతో మర్దించి రేకులపై లేపనముచేసి యెండించి ప్రమిదల సంపుటముగా నుంచి చీలమన్నుయిచ్చి పుటంబిడి సాంగశీతలమునదీసి యా సువర్ణపురేకులకు నాలుగవభాగము రసభస్మముకలిపి నిమ్మపండ్లరసముతో మరల మర్దించి ఎనిమిది పుటంబులిడిన సువర్ణము భస్మమగును

స్వర్ణభస్మము మూడవక్రమము

శుద్ధిచేసిన బంగారము యొకభాగము శుద్ధిచేసిన రసభస్మము రెండుభాగములు యిటులి వీని నేకముచేసి యుదకములో మర్దించి యందలి నీరునువదిపి ముద్దజేసి దాని కర్ధభాగము శుద్ధిచేసిన గంధకమును ఇంగ్లీకమునుచేర్చి ప్రమిదలోనుంచి చీలమన్ను లేపనముచేసి పుటంబిడిన భస్మమగును పిదప దానికి రెంటభాగము శుద్ధిజేసిన గంధకమును ఇంగ్లీకమును చేర్చి రెండుపుటంబులిడిన బంగారము శుద్ధముగా భస్మమగును

స్వర్ణభస్మముయొక్క ఉపయోగములు

దీనిని సేవించుటవల్ల బుద్ధిబలము శరీరకాంతి, ఆయుర్వృద్ధి వీర్యవృద్ధి కామము, ఆరోగ్యము, వాఛా

లత్వము స్మృతి వీనిని కలిగించును జ్వరము మేహము,
రాజయక్ష్మము మదిమి శ్వాస కాసలు వాతము శుక్ల
నష్టము పైత్యము ప్రమేహము గ్రహణి అతిసారము,
కుష్ఠ విషము ఉన్మాదము వీనినిపోగొట్టును [illegible]
మిచ్చును సర్వేంద్రియములకు నరములకు తృప్తియును
శరీరసౌఖ్యమును గలుగజేయును సమ[illegible]క్రియల
చేయును

అశుద్ధ సువర్ణ భస్మ గుణము

అశుద్ధమైన సువర్ణ భస్మము సౌఖ్య వీర్యబలముల
పోకడసులయేగాక రోగమును దుష్టమైన వర్ణమును గలు
గంజేయును కావున బాగుగా శుద్ధిచేయబడి సువర్ణమునే
భస్మము చేయవలయును శుద్ధిగాని భస్మములు సేవించిన
శీఘ్రస్థాబల్యమును, అసౌఖ్యమును బలవీర్యనాశనంబును
మరణమును గలిగించును

అశుద్ధ సువర్ణ భస్మసేవకు విరుగుళ్లు

శుద్ధిచేసిన కరక్కాయలచూర్ణమును కలకండయును
సమపాళ్లుగా గలిపి పూటకు బేడెత్తుచొప్పున రెండుపూటలను
వారముదినములు పుచ్చుకొనుటయును (2) జటామాంసి

కషాయము పూటకు 4 6 తులముల చొప్పున ఐదిదినములు పుచ్చుకొనుచుండిన యెడల అశుద్ధభస్మదోషములు హరించును.

ఇది వాత క్రమము

మోతాదు పూట 1 మొదలు 2 గురిగింజల యెత్తు అనుపానములు—గుంటకలగరాకు రసముతో సేవించిన సంభోగశక్తి అధికమగును పాలతో సేవించిన బలమును గలిజేరాకు రసముతో సేవించిన నేత్రరోగములను నేతితో సేవించిన ముదిమియు పోగొట్టును వసతో సేవించిన బుద్ధిని హెచ్చించును కటుకరోహిణితో సేవించిన తాపమును కుంకుమపువ్వుతో సేవించిన శరీరకాంతియును అప్పుడు పితికిన ఆవుపాలతో సేవించిన దారుణ క్షయరోగములను లవంగములు శొంఠి మిరియాలు పిప్పిచూర్ణముతో సేవించిన ఉన్మాదము వాత పిత్త శ్లేష్మములు యుద్రేకమును ఉసిరిగపప్పుచూర్ణము తేనెలో సేవించిన దారుణ గ్రహణి రోగములను తేనెతో సేవించిన విషములను శంఖపుష్పి [పద్మపుతిగె] రసముతో సేవించిన ఆయుర్వృద్ధియును నేలగుమ్మడిగెడ్డల చూర్ణముతో సేవించిన పుత్రోత్పత్తి గలుగును ఈ విధముగా అనుపాన విశేషమును గుర్తుయెరిగి వాడుకోవలయును

పాలతుత్త భస్మము

ఒకఫలం పాలతుత్తమును కల్వములోవుంచి రుద్ర జడఆకుపసరులో మర్దించి బిళ్లచేసి ఎండబెట్టి ప్రమిదలోపెట్టి శీలమన్ను చేసి యేరుపిడకలతో పుటంవేసేది భస్మమగును

దీనియొక్క గుణములు

వెగటుగా కారముగ నుండును తేలికనిచ్చును విరోచనముచేయును నేత్రములకు మేలుచేయును క్రిమి రోగమును దురదను కుష్టువును విషమును హరించును మనోవికాశమునిచ్చును అశుద్ధభస్మ సేవనవలన పైత్య వికారము వమనము పుట్టును

అశుద్ధభస్మము సేవించిన విరుగుళ్లు

నిమ్మపండ్లపులుసు (దీనిని పూటకు 3 4 తులముల చొప్పున మూడుదినములు ఉదయంపూట పుచ్చుకొన వల యును) (2) నీళ్లలోవేసి పిసికిన వరిపేలాలు మూడు నాలుగు దినములు రెండుపూటలు పుచ్చుకొనవలయును

కదళీఫల భస్మము

ఒక చిన్నకుండలో అరటిపండ్ల ముక్కలనువేసి గోక్షీరరసముపోసి శీలమన్ను యిచ్చి గుంటత్రవ్వి మూరెడు పుటంవేసేది భస్మమగును

ఈ భస్మముయొక్క గుణము

ఈ భస్మము విరోచనము చేయును మేహశాంతి వీర్యపుష్టి బలము చేయును చిక్కనిరక్తమును పుట్టించును సంతోషము నిచ్చును గుండెలను పొట్టను మృదువు పరచును కాకను పయిత్యమును పోగొట్టును ఆణచును గొంతుకను శుభ్రపరచును

దీనికి విరుగుళ్లు

1 అరటిపండ్లచర్మము 2 పంచదార 3 పటికిపంచదార 4 శెనె 5 పెసలు 6 మిరియాలపొడి లేక కషాయము 7 నెయ్యి 8 పొగడపండు 9 ఉప్పు 10 అల్లము యివి అన్ని విరుగుళ్లు ఈ భస్మమువల్ల పురాణ రక్తగ్రహణీయు రక్తాతిసారమును కట్టును

రాతినార భస్మము

రాతినార అరుతులము ఎతెచ్చి ఖల్వములోవుంచి తెల్లజొరిక ఆకురసముతో రెండుఝాములు మర్ధించి బిళ్ల చేసి ఎండవిచ్చి ప్రమిదలోవుంచి చీలమన్నుయిచ్చి పుటము వేసేది యీ ప్రకారము మూడుపుటములు పెట్టవలయును

భస్మీకరించును ఈ భస్మము చలవ మిరియాల [illegible]
చీనాచక్కెర కలుపుకొని యిందులో రాతినారిభస్మము
మిళితము చేసుకొని పుచ్చుకుంటె నీరుచురుకుడు [illegible]
ప్రమేహము ఉష్ణములు తీరును

కఫరి భస్మము

కఫరి నాలుగుతులములు తీసుకవచ్చి [illegible] పుంచి గాడిద గరప ఆకురసముతో మర్దించి [illegible] బాగా యెండనిచ్చి మూకుళ్లలో నుంచి [illegible] యిరవై పిడకలతో పుటంవేస్తేది భస్మమగును

దీనియొక్క గుణములు

పయినవ్రాసిన కుష్ఠురణములు [illegible] విషము వీనిని హరించును దీనిసేవవలన [illegible] రోగములు వ్రణములు వారించును [illegible] సేవవలన చర్ది వమనము అరుచి [illegible] దుర్గుణముల పుట్టించును

దీనికి విరుగుళ్లు

నిమ్మపళ్లరసము మూడుదినములు [illegible] 2 వరిపేలాలు పీళ్లలోవేసి బాగుగాపిసికి 2 [illegible] ప్రొద్దుటను సాయంకాలము పుచ్చుకొనవలయును

తురిపి భస్మము

వన్నవల్లేరు వేళ్లు కాటుకవలె నూరి మూసగాచేసి తురుమకు కవచమిచ్చి చీలమన్నుయిచ్చి లఘుపుటంవేసేది ఈ ప్రకారముగా మూడులఘుపుటములు వేసిన తరువాత తీసుకుని బలముగా కవచమిచ్చి నాలుగవపుటము పెద్ద పుటముగా వేసేది స్వచ్ఛమయిన భస్మము అగును

తెల్లతగర భస్మము

తెల్లతగరము నాలుగుతులములు తెచ్చి కరగించి యిప్పనూనెలో యేడుమార్లుతోపి తరువాత పుల్లటిపెరుగులో యేడుమార్లు తోయవలయును అట్లుయొనర్చిన శుద్ధియై స్వచ్ఛమైనది అగును

ఈ ప్రకారము శుద్ధిచేసి చింతాకువలె రేకులుచేయించి యర్రగన్నేరు వేళ్లపట్టు పకపిసె కాటుకవలె మర్దించి కవచ మిచ్చి పుటం వేసేది. భస్మీకరించును

ఈభస్మముయొక్క ఉపయోగము

సర్వమేహములను పైత్యములను హరించును గ వష్టము ప్రమేహము సెగరోగము తాపము పాం క్రిమిరోగము వీనిని హరింపచేయును మిక్కిలి

వీర్యవృద్ధి చేయును క్రమక్షయ కఫము శ్వాస శూల వమనము ప్రదరరోగము వీనిని పోగొట్టును బలము వీర్యము, కామము, అగ్నిదీప్తి, బుద్ధిబలము, ధాతుస్థైర్యము, వీనిని తప్పక గలుగచేయును

అశుద్ధభస్మ సేవవలన గలుగునష్టములు

వాంతి, భ్రాంతి, శుక్లనాశనము, తాపము, గుల్మము, కుష్టువు, పాండువు, ప్రమేహము, పొక్కులు, వాతము, పక్షవాతము, రక్తవికారము, కామక్షయము మొదలగు ననేక మహారోగములు గలుగును

అశుద్ధ భస్మ సేవవలన గలిగినవాటికి విరుగుళ్లు

బుద్ధివేరుచెక్క చూర్ణములో సమముగా పటిక బెల్లము చూర్ణము కలిపి పూటకు మూడుఅణాలయెత్తు చొప్పున రెండుపూటలను పది లేక పదిహేనుదినములు పుచ్చుకొనడము

తాడికాయ, వుసిరికాయ, కరక్కాయ, పిప్పళ్లు వీటిచూర్ణము పైనచెప్పిన విధమున సేవించవలయును

ఈ భస్మము సేవించుటకు అనుపానములు కుదురు రోగములు

ఈ భస్మము మోతాదు 1 మొదలు 8 గురిగింజల ఎత్తువరకున్ను పచ్చకర్పూరంతో సేవించిన నోటి దుర్గంధం పోవును అనుపానతోగాని జాజికాయగాని సేవించిన వీర్య వృద్ధి గలుగును ప్రమేహమందు తులసియాకురసముతోడను, గుల్మము, ప్లీహ వీనియందు వెలిగారక్షారముతోనున్ను

పాండువునందు అన్నభేదితోడను, ఊర్ధ్వశ్వాస, రక్త పిత్తము, వీనియందు వసువుచూర్ణముతోడను, పైత్యము నందు శక్కరతోడను, సేవించవలయును తేనెతో సేవించిన బలముగలుగును కస్తూరితో గాని సేవించిన అజీర్ణమును, వెల్లుల్లిరసముతో సేవించిన హస్తగత జ్వరమును, వావిలి ఆకురసముతో సేవించిన కుష్టురోగమును, మజ్జిగతో సేవించిన వాతగుల్మ రోగములను, ఉత్తరేణి సమూలముతో సేవించిన శిరోరోగమును, జాజికాయ, జాపత్రి, లవంగ ములు సమవాయ చూర్ణముతో సేవించిన నడుమునొప్పి పచ్చకర్పూరము కుంకుమపువ్వు వీనితో ఒకపక్షము సేవించిన బలము చేయును

శ్వేతవంగభస్మము

నేరేడు చెట్టువేళ్ల వట్టిమారి గొబ్బిరికాయంత ముద్ద చేసి తగరము రెండుఫలాలు రేకులుగాకొట్టి పయిన బిట్టి కపచమిచ్చి గజపుటములు వేసేది భస్మీకరించును

అనుపానములు గూర్చి ఆయా వ్యాధులకు యేయే అనుపానములో ఆయా అనుపానములతో యిచ్చేది వ్యాధులు తీరును

శంకుపాషాణ భస్మము

శుద్ధిచేసిన శంకు పాషాణము అరకోడిగుడ్ల పెంకులు ఫలమున్నర యివి రెండున్ను ఖల్వములోవుంచి జిల్లేడు కాయలలో వచ్చు రసముదంచి తీసుకొని ఈ రసములోపి ఆరుఝాములు మర్దనచేసి బిళ్లచేసి యెండించి పలుచగా యుండే చిన్నప్రమిద్మదలోమూం చీలమన్నుయిచ్చి లఘు పుటంవేసేది భస్మమగును

ఈ భస్మము బియ్యపుగింజ ప్రమాణము జీలకర్ర చూర్ణము తేనె వీటితో అనుపానముగా పుచ్చుకుంటే చలి జ్వరములు వరుసజ్వరములు తీరును

ఇందుకు పత్యము

కందిపప్పు వంకాయ మునగకాయ గొయ్య
తోటకూర తియ్యదారు, అన్నము
పులుసు పొగాకు కూడదు

శృంగి భస్మము

దుప్పికొమ్ములు పకపీసెడుతెచ్చి అంగుళ ప్రమాణ
ముగా తునకలుచేసి అపామార్గమూలికను కవచముచేసి నీరు
లేకుండా యెండబెట్టి బాగాఎండినతర్వాత మూరెడు గుంట
త్రవ్వి ఏరుపిడకలతో పుటంవేస్తే భస్మీకరించును

దీని ఉపయోగములు

ఈ భస్మం గురిగింజయెత్తు తేనెతో పుచ్చుకుంటే
వాయువులు రొమ్మునొప్పులు కడుపునొప్పులు హరించును
చక్కెర (పంచదార) తో పుచ్చుకుంటే పిత్తవాయువులు
దేహమందలి నొప్పులు తీరును ఇందుకు వాతవస్తువుల
మానవలయును

యథాపత్యము.

ఆర్ద్రక భస్మము

క్రిష్ణాభ్రకము రేకులుగా వలిచి పుల్లటినీళ్లలో వేసి నలుబది దినములు పూరనిచ్చి ఎత్తుకొని రోటిలోవేసి చూర్ణముగా దంచి అవిశాకు రసమున రెండుదినములు తెల్లజిల్లేడు రసాన రెండుదినములు మర్దించి బిళ్లచేసి మూకుటిలో బెట్టి ఎండలోవుంచి ఎండనిచ్చి ఎండినతరువాత వయినమూకుడుమూసి చీలమన్నుచేసి ఎండబెట్టి గజంలోతు గజం వెడల్పు గుంటత్రవ్వి గుంట సగమువరకు యెరుపిడకలు పరచి ఈ పిడకలమీద ఔషధంబెట్టి పయిన గుంట నిండుగ యెరుపిడకలువేసి పుటంవేసేది భస్మమవును ఈ భస్మము సకల ఔషధములకు ఉపయోగించకొనేది

ఆర్ద్రక భస్మముయొక్క గుణములు

అనుపాన విశేషములతో నిచ్చిన త్రిదోషములు హరించును గ్రహణి క్షయ ప్రమేహము మూలవ్యాధి అతిమూత్రము శ్వాస కాస విషము కుష్ఠు వాతరోగములు పిత్తరోగములు క్షీణత్వము గాయములు పాండువు భ్రమ కామిల గుల్మము మొదలగు ననేక రోగముల నివృత్తి చేయును మేహశాంతి వీర్యవృద్ధి దేహపుష్టి ఆయుర్వృద్ధి

అగ్నిదీప్తి బలము రక్తపుష్టి వీనిని కలుగచేయును మిక్కిలి ఆరోగ్యకరమయినది మరియు దీనికి సువర్ణ భస్మముయొక్క గుణములు గలిగియుండును

అశుద్ధ భస్మ సేవకు విరుగుళ్లు

ఈ భస్మ సేవవలన అనేకరోగములు పుట్టును దీనికి విరుగుడు ఉసిరిగవరుగునీళ్లలోసి మారి తీసినరసమునుగాని వచ్చికాయల రసమునుగాని పూటకు మూడు నాలుగు తులములయెత్తు రసము చొప్పున ఉదయంపూటను మూడు నాలుగు దినములు పుచ్చుకొన్న అశుద్ధాభ్రక దోషములు నివర్తించును

ఈ భస్మమునకు రోగములు అనుపానములు

పిప్పలిచూర్ణము తేనె ఈ రెంటితో సేవించిన కాస శ్వాస విషము భ్రమ కామిల గుల్మ పాండువు గ్రహణి కఫము క్షయ ప్రమేహము పైత్యము వాతము కుష్ఠువు జీర్ణజ్వరము అరుచి వీనిని హరించును శుక్లవృద్ధి బుద్ధిబలమును గలుగును శిలాజిత్తు పిప్పలి చూర్ణము,

7

తేనెతో సేవించి ప్రమేహరోగము లన్నియు నివర్తించును స్వర్ణభస్మముతో సేవించిన క్షయరోగములు నివర్తించును ధాతుపుష్టికలుగును కరక్కాయచూర్ణము బెల్లము వీనితో సేవించిన వాతరక్తము యేలకులు చక్కెర వీనితో సేవించిన రక్తపిత్తమును హరించును నేలవుసిరి శర్కర వల్లేరు ఏలకులు వీనిచూర్ణము ఆవుపాలతో సేవించిన మూత్రకృఛ్రము ప్రమేహము హరించును తివ్వసత్తి కండ శర్కర వీనితో సేవించిన ప్రమేహము లన్నియు నివర్తించును త్రిఫలచూర్ణము ఆవునేయి తేనె వీనితోసేవించిన వీర్యవృద్ధికలుగును నేత్రరోగములుహరించును ఉడిగింటలతో విచ్చిన అనేకవిధములయిన మూలవ్యాధులు నివర్తించును గంజాయిఆకు చూర్ణముతోవిచ్చిన వీర్యస్తంభన గలుగును గంటికారంగి పుష్కరమూలము శొంఠి పెన్నేరుగడ్డ వీనిచూర్ణము తేనెతో సేవించిన వాతరోగములు హరించును; శేకుచూర్ణము పిప్పళ్ళచూర్ణము తేనె వీనితో సేవించిన కఫరోగములు హరించును యవక్షారము మొదలగు క్షారములతోసేవించిన మూత్రకృఛ్రము అగ్నిమాంద్యము మూత్రఘాతము యివి నిశ్శంకయముగ హరించును లవంగాలు తేనె వీనితోసేవించిన శుక్లవృద్ధికలుగును ఆవుపాలు చక్కెరవీనితో సేవించిన పిత్తరోగములన్నియు హరించును

సూతభస్మము

పదిహేనుతులముల పాదరసము ఖల్వములోనునిచి ఇటుకరాయి పొడిచేసి ఒకగడియసేపు మర్దించి నీళ్ళతో కడగ వలయును (వేడినీళ్ళు.)

తిరుగ కరిదూపమునువేసి రెండుగంటలకాలము మర్దించి నీళ్ళుపోసి కడిగేది

కలబంద రసముతో రెండుఘడియలు మర్దించి నీళ్ళు పోసి బాగుగాకడిగేది శుద్ధియౌను

యీప్రకారం శుద్ధిచేసిన పాదరసము మూడుతుల ములు ఖల్వములోయుంచి యఱ్ఱటి వుత్తరేణిరసముతో రెండుదినములు మారి ఘనమైనరసముకు కవచమిచ్చి లఘు పుటమువేస్తే భస్మమాగును

ఈభస్మము సకలఔషధములలోను వాడుకొన వచ్చును యీభస్మము బియ్యపుగింజ ప్రమాణము తాటి బెల్లముతోగాని అక్కలకర్రమారి కవగగింజప్రమాణము ముద్దయెత్తుకొని కొద్దివల్లముగాచేసి యందులో బియ్యపుగింజ ప్రమాణము రసభస్మముపెట్టి మూతమూసివుండగాచేసి

అంగిటవేసి మ్రింగివేయవలయును ఈలాగున మూడుదిన ములు ఆరుపూటలు అయిదుదినములు పదిపూటలుగాని ఏడు దినములుగాని పుచ్చుకునేది రోగముయొక్క బలాబలము చూచుకొనియిచ్చేది

ఇందుతీరువ్యాధులు

మేహశల్దిరోగములు ప్రమేహవ్రణములు చేతులు కాళ్ళువట్టు వడికగడ్డలు కరిమేహములు మేహగడ్డలు శూలలు గుల్మరోగములు పసిమితెలుపురోగములు కంఠ మాలలు భగంధరములు పిప్పరోగములు మొదలగునవి మానును

యిందుకుపథ్యం

కందిపప్పు, కొయ్యతోటకూర లేతవంగపిందెలు మునగ పిందెలు పెద్దచిక్కుడుకాయలు కొద్దిగా పులుపువేసినచారు అవుసాలు అన్నము పుచ్చుకునేది ఒకవేళ నోరుపొక్కితే తుమ్మచెక్క పూటపట్టేది

88 లవణభస్మం

అందువుప్పుఫలము 2 పెట్లవుప్పుఫలం 3 వెలిగారంఫలం 4 పటికారముఫలం 5 కల్లుప్పుఫలం

యీపంచలవణములను విష్ణుక్రాంతరసముతో నాలుగు ఝాములు మర్దించి బిళ్ళచేసి ఎండబెట్టి పెద్దబానికలోపెట్టి పయినమూకుచీలమన్నుయిచ్చియేరుపిడకలతో పుటంపెట్టేది తరువాతయెత్తుకొని ఖల్వంలోవుంచి కుప్పింటాకు రసంతో రెండుఝాములు మర్దించి బిళ్ళచేసి పయిమాదిరిగానే పుటంవేసేది తరువాత ముల్లంగిరసంతో రెండుఝాములు మర్దించి బిళ్ళచేసి ఎండనిచ్చి ప్రమిదలోపెట్టి గట్టిగా చీలమన్నుచేసి పుటంవేసేది భస్మమగును

ఈభస్మము యెవిమిది గురిగింజలయెత్తు తేనెతో పుచ్చుకుంటే గర్భవాయువులు కడుపునొప్పులు హరించును కళింగాదిచూర్ణముతో పుచ్చుకుంటే సూతికావాయులు శూలలు, పీరుకట్టు శరీరంనొప్పులు కాళ్లచేతులుపోట్లు మొదలగునవి హరించి ఆరోగ్యముగలుగును

8

87 కంచుభస్మము

ఒకపలం కంచుపొడి చేసి మూసలోవేసి కాచికాచి పుల్లనిమజ్జిగలో మూడుసార్లు పోయవలయును అట్లుపోసిన యడల శుభ్రమయిన వస్తువగుటయేగాక శుద్ధియగును

తరువాత దానిని ఖల్వములోవుంచి కారం వరహా యెత్తు పెల్లుప్పు సున్నం వరహాయెత్తు చేర్చి నీలియాకు రసముతో నాలుగుఝాములు మర్దించి బిళ్ళచేసి ఎండనిచ్చి ప్రమిదలోపెట్టి చీలమన్నుయిచ్చి వరాహపుటంవేసేది తిరుగ యెత్తుకాని ఖల్వములోవుంచి పయినచెప్పిన ప్రకారమున్ను పెల్లువుప్పు సున్నమునుగూర్చి పయినచెప్పిన మూలిక రసముతో నాలుగుఝాములు మర్దించి బిళ్లచేసి ప్రమిదలో యుంచి చీలచేసి యేబదిపిడకలతో పుటంవేసేది భస్మమవును ఈ భస్మము నేతితో పుచ్చుకుంటే క్షయరోగమును శ్వాస కాసము రాచపుండ్లు తీరును ఇద్సాపథ్యం

అయభస్మము

ఒకఫలము అయము పొడిచేసి అయమును ఖల్వ ములో యుంచి విష్ణుకాంత రసముతో పకదినము మర్దించ

బిళ్లకట్టి ఎండవిచ్చి ప్రమిదలోయుంచి చీలమన్ను యిచ్చి ముప్పది పిడకలతో పుటంవేసి యెత్తుకుని ఖల్వమున నుంచి నేరేడుచెక్క రసముతో మర్దించి ఆ మర్దనాచేయుటలో యన్ని వరహాలయెత్తు వెలిగారంవేసి కుప్పింటాకు రసము బోసి బాగా మర్దించి బిళ్లచేసి ఎండవిచ్చి ప్రమిదలోయుంచి చీలమన్ను యిచ్చి యిరువదిఅయిదు పిడకలతో పుటంబెట్టిన భస్మీకరించును

దీనియొక్క గుణములు

ఈ భస్మము ఆవునేతితో గురిగింజ ప్రమాణము పుచ్చుకుంటే దేహములోయుండే మేహరోగములు తీరును పాండురోగములు తీరును చక్కెరతో పుచ్చుకుంటేవిషపీరు విషరోగములు పరుగెత్తిపోవును ఇద్బావశ్యము

మణిసిల భస్మము

మణిసిల మూడుతులములు సహదేవివెన్ను మూడు తులములు వెల్లుప్ప మూడుతులములు, యింద్రకాయపెంకులు మూడుతులములు యివియన్నియు ఖల్వములోవేసి నిమ్మపండ్ల రసముతో మూడురూములు మర్దించి ఎండబెట్టి ప్రమిదలోయుంచి శీలమన్నుయిచ్చి నెయ్యారపుటంవేసేది భస్మమగును

దీనియొక్క గుణము

ఘాతజ్వరములను యితరజ్వరములను విషములను కఫవాతములను కుష్ఠును రోగోట్లను దేహదారుఢ్య మిచ్చును కొన్ని ఔషధములలో ఉపయోగింపనగును

అశుద్ధభస్మమునకు విరుగుళ్లు

క్రమముగా శుద్ధిగానిభస్మము ననేకరోగముల పుట్టించును ఆవుపాలలో తేనెవేసి మూడుదినములు సేవించిన అశుద్ధభస్మ వికారములు యావత్తు నశించి సౌఖ్యమిచ్చును

ఆమలగంధక భస్మము

నెల్లికాయ గంధకము చిన్న మొగలిర్లమాత్రములో వకసారిశుద్ధి రెండవసారి బూడిదగుమ్మడికాయ రసములో శుద్ధి, మూడవసారి చెరకుపాలతో శుద్ధి చేయవలయును దీనిని శుద్ధిచేయు పద్ధతి యేలాగంటె వక చట్టిలో చిన్న మొగలిర్ల మాత్రముపోసి చట్టికి వకగుడ్డ మూతగా గట్టి మూతపయిన గంధకముపోసి పయిన మరియొక చట్టి సందు లేకుండామూసి గట్టిగా చీలమన్ను యిచ్చి ఆరనిచ్చి గుంట

త్రవ్వి గుంటలో ఈ చట్టిని చక్కగా అమర్చి చట్టిపయిన 40 పెద్దపిడకలు పేర్చి పుటంవేసేది గంధకము కాలిక్రింద చట్టిలోకి మణిమణులుగా దిగియుండును దానిని యెత్తుకొని కడిగివేసి ఎండబెట్టేది ఈ గంధకమును ఖల్వములో ఒక ఫలం గంధకమునువేసి నల్లటి కోడిపెట్టిన కోడిగుడ్లను పగుల గొట్టి అందులోవుండే పచ్చటి కరువు పారవేసి తెల్లటికరువు ఒక పింగాణీలో యుంచుకొని ఖల్వములో గంధకముతోని చెయ్యి వదలకుండ మూడుదినములు మర్దించి తెల్లటిపింగాణీలో యుంచి ఎండబెట్టేది ఈ ప్రకారముగా ఘనముగా ఎండబెట్టితే భస్మీకరించును

యిది వాడుక్రమము

గంధకభస్మము అర్ధగురిగింజయెత్తు తేనెతో పుచ్చుకుంటే మేహరోగములు మేహవాయువులు మానును

మిరియాల చూర్ణముతో పుచ్చుకుంటే అండము యొక్కడం దిగడం సహించవిలోటు ఇవిమానును ఫిరంగిచెక్క చూర్ణముతో పుచ్చుకుంటే మేహ ప్రమేహములు మానును పైత్యరోగములకు జీలకర్ర చూర్ణము మరియు ఈ భస్మముచేరిన లేహ్యముతో పుచ్చుకుంటే వీర్య స్తంభన మౌను

మరియు ఈభస్మము తెల్లజిల్లేడుపాలలో కలిపి వేళ్ళ వలం ఉలాందలింగమునకు నాల్గుమాత్రలు కుడిక్షీయుచ్చిన యెడల మైనమౌను ఈ మైనమును మిర్యాపుగింజ ప్రమాణము తేనె యందుపుచ్చుకుంటె వాత వాయువులు మేహ వాయువులు హరించి ఆరోగ్యము గలుగును

౮౭ గంధకభస్మము రెండవప్రకరణము

సౌలగంధకమును తీసుకువచ్చి పాషాణపు ఆకు ముద్దగా నూరి ఈముక్కలకు కవచమిచ్చి ఒకపిడతలో మోదుగుచెక్కయొక్క క్షారమునుపోసి అందులో ఈముక్కలను యిడిపైనతిరుగక్షారమునుపోసి చీలమన్ను యిచ్చి పుటంవేయవలయును యిట్లువేసిన స్వచ్ఛమైన భస్మమగును

యిది అన్నిటియందు వాడుకొనదగి ఉన్నది

౮౮ గంధకభస్మముయొక్క ఉపయోగములు వాడుక్రమము

ఈభస్మము భ్రమ దాహము శోష మైల్యము వీనినిహరించును నేత్రములకు బలమునిచ్చును దేహపుష్టి బలము అగ్నిదీప్తి వీనినిచ్చును సర్వకుష్ఠులు శూలలు సర్వక్రిమిరోగములు వాతపిత్తము సవాయి చిడుము గజ్జి ఇతరచర్మరోగములు, క్షయ శ్లేష్మము వీనిని నివృత్తి

చేయును బుద్ధిబలము వీర్యవృద్ధి, ఆయుర్వృ
గలుగచేయును మోర్లదిగడమును పోగొట్టున
పమురునువృద్ధించును సౌమ్యముగా విరోచనము
పిల్పుశక్తిగల నరములయొక్క వ్యాధులను అం
పోగొట్టును అనుపాన విశేషములచేత పమస్తర
జయించును క్రమముగా శుద్ధిగాని ఆభ్రకము ర
పిపివలన గలిగెడు రోగములను పైతము వి
గంధకము క్రమముగా శుద్ధికానియడల వనేకరో
వుట్టించును దీనికి విరుగుళ్ళు 1 నెయ్యికలిపిన
2 లవంగమును వన పీవి చూర్ణము 3 గరిక
లేకకషాయము యీమొదలయిన వస్తువులు
గంధక దోషము పోవును

ఈగంధక భస్మమును అధికముగా వి
పెట్టును గనుక గంధక భస్మమును తినుకాలవ
దప్పుడు బలకరమైన ఔషధములను వాడ
మోతాదు (4 మొదలు 16) గురిగింజలయెత్తు
విరోచనమునకు మోతాదు పావలాయెత్తు మొదల
వరకును బెల్లముపాకముతో వుండచేసి గావి అ

గలిపిగాని పుచ్చుకొనవలెను వీనిని నల్లజీలకర్రను సమ
భాగములుగా చూర్ణంచేసి మంచినూనెలోగాని కొబ్బరినూనె
లోగాని గలిపి దేహమునకు పూసిన గజ్జి చిడుము సవాయి
పొక్కులు చెర్మరోగములుపోగొట్టును

97 అనుపానములతో భస్మసేవ

త్రిఫల చూర్ణముతో నిచ్చిన నేత్రరోగములు ఆవునేతితో
నిచ్చిన వ్రణములు ఆవునెయ్యి తేనె వీనిలోకలిపి కండ్లకు
పెట్టిన శుక్రమను నేత్రరోగమును మిరియాల చూర్ణము
ఆవునేతితో గాని పిప్పళ్లచూర్ణము ఆవునేతితోగాని యిచ్చిన
శాపరోగము నేలములగవిత్తుల ఆవునెయ్యి వీనితో నిచ్చిన
క్షా॰ ఎప్పళ్ళ చూర్ణము తేనెతో నిచ్చిన జ్వరభంగము
(గొంతుక వెలుగురాయుట) తమలపాకుల రసముతో
నిచ్చిన పార్శ్వపునొప్పి నిమ్మపండ్ల రసముతో నిచ్చిన
విశూచి బెల్లముతో నిచ్చిన ప్రమేహము ఉసిరిగపప్పు
చూర్ణముతోనిచ్చిన అజీర్ణము నువ్వులనూనెతోనిచ్చిన
దద్దురరోగము శొంఠి తేనెతోనిచ్చిన గ్రహణి నింబపం
చాంగము వేపచెట్టుయొక్క చెక్క పువ్వు కాయ వేరు వీని
చూర్ణముతో నిచ్చిన కుష్టరోగము తులసిఆకురసము

నెయ్యితోనిచ్చినే వాతరోగము అపునేతితోనిచ్చిన పయిత్య రోగము శొంఠి బెల్లముతో నిచ్చిన కఫరోగమును హరిం చును శుద్ధగంధకభస్మము పదిపలములు గుంటకలగరరసము అయిదువలములతోనూరి యెండించి దానికి అర్ధభాగము కర క్కాయలచూర్ణముగలపి తేనె అపునెయ్యితో రెండుమాస ములు సేవించిన ముసలితనము బోవును విశేష వీర్యవృద్ధి గలుగును

98 ప్రవాళభస్మము

పగడములుతెచ్చి ఖల్వములోవుంచి తెల్లజిల్లేడు పాలతో నాలుగుఝాములు మర్దించి బిళ్ళచేసి ఎండబెట్టి బాగా యెండినతరువాత ప్రమిదలోబెట్టి కుక్కుటపుటంవేసేది తరు వాత యెత్తుకొని వాకుడురసముతో మర్ధించి బిళ్ళచేసి ఎండ నిచ్చి ప్రమిదలోవుంచి చీలమన్నుచేసి పుటంవేసేది భస్మీక రించును ఈభస్మము గురిగింజయెత్తు వాకుడుచూర్ణముతో గావి పుచ్చుకుంటే వాత క్షయలు మేహక్షయలు కఫక్షయలు హరించును తేనెయందు పుచ్చుకోవచ్చును

99 సప్విర భస్మము

ఖశఫలము పచీరమును ఖల్వములోనుంచిఅడవిఆముదపుచెట్టు

అనగా తెల్లగాయుండే ఆముదపుచెట్టు పాలతో నాలుగుయామములుమర్దించి గన్నేరాకులరసముతో రెండుయామములు మర్దించి బిళ్ళచేసి బాగుగాఎండనిచ్చి ప్రమిదలోవుంచి గట్టిగా చీలమన్నుయిచ్చి యేరుపిడకలతో పుటంవేసేది. భస్మమగును

100 యిదివారుక్రమం ఇందున తీరువ్యాధులు ఎన్ని

1 సర్వీరభస్మము ఏరహాయెత్తు 2 కాంత వరహాయెత్తు 3 మిర్యాలు వరహాయెత్తు 4 లవంగాలువరహాయెత్తు మూడు నన్నపిప్పళ్ళు చిత్రమూలంవేరునట్టి అయిదురుషులు ఈవ స్తువులను వెచ్చచేసి చూర్నముచేసి ఒందు సర్వీర భస్మాన్ని ఖల్వమునందుంచి యీచూర్నముతో చనుపాలతో వకఝాము మర్దించి మిర్యాల శేర కంది గింజప్రమాణం మాత్రలుచేసి సన్నిపాతజ్వరితులకును దోషజ్వరములు దోషములుకలిగినవార్లకు మహాజ్వరముల వాయువుచా పుట్టినవార్లకు ఒకమాత్రయిచ్చేది నయమగును —ములగ చెక్క 2 వులిమిరిచెక్క 3 జిర్రేదువేరుచెక్క—యివి క షాయముపెట్టి ఒకచొమ్ము కషాయము త్రాగించేది సన్ని పాతములు హరించును

1 అశ్వలకట్ర 2 విషబొద్దివేరు 3 వావింటవేరు వీటి కషాయముతో యిస్తే జ్వరములు దోషము మొదలయిన వాతములు హరించును వీటిలో చనుపాలు మిశితముచేసి యిస్తే దాహము నాలుక మంట్లు పారినదోషములు హరించును

101 అన్నభేది భస్మము

అన్నభేది తెచ్చి కల్వములోయుంచి నిమ్మనంట్ల రసముచేత నాలుగుయామములు మర్దించి బిళ్ళచేసి ఎండపెచ్చి ప్రమిదలోబెట్టి మరియొకప్రమిదెమూసి చీలమన్నుయిచ్చి పుటంవేసేది తరువాత బోడసరమునమూలముతెచ్చి రసము దీసి అరసముతో రెండు యామములు మర్దించి బిళ్ళచేసి ఆర విచ్చి ప్రమిదలోబెట్టి మరియొకప్రమిద బోర్లించి చీల మన్నుయిచ్చి పుటంవేసేది భస్మీకరించును

102 ఈభస్మముయొక్క ఉపయోగములు

అగ్నిదీప్తినిచ్చును వాతము కఫము కుష్టువు జ్వరము క్షయ పాండువు వీనిని హరించును మంచిరక్త మును బుట్టించును వెంట్రుకలకు బలమునిచ్చును అన్న మరుగచేయును రక్తమును శుభ్రపరచును బలముచేయును; దుష్టరక్తమును శారచేయును; క్రిమి, అతిమూత్రము

యుకుండ్రము, దగ్గు, అగ్నిమాంద్యము పీనిని హరించును. పాతవ్రణములు, పుట్టువ్రణములు, (అనగా కెలుపేయు పుండ్లు) గండమాలలు, మాంసముకుళ్ళిపోయ్యే లేక అవి చేసే వ్రణములు, వీటిపై ఈ భస్మము నెయ్యిలో కలిపి గడిగిన మానును; దీనిని కేవలదివ్యౌషధిగాని బాలింతరోగులకు గాని, యేలకులు లవంగాలు, దాల్చినచెక్క, నాగకేసరములు పీని చూర్ణములలో గలిపిగాని, అన్నను అను ఇంగ్లీషువారు వాడేమూలికసారములో గలిపిగాని మాత్రలుచేసి ఇయ్యవగును.

108 మోకాలువాపు క్రమము

ఒకటిమొదలు పూటకు మోకాలు అరు గోధుమగింజలయొత్తువరకును. అపరిశుద్ధ అన్నభేది భస్మముకు విరుగుళ్లు. గాడిదలద్దె రసము దీనిమోకాలు పూటకు 3 లేక 4 తులములయొత్తు చొప్పున మూడు నాలుగు దినములు సేవించిన వికారములుడుగును. యిది వయినచెప్పిన వ్యాధులకు బాగుగా పనిచేయును.

కనకదండి సీతారామయ్యాఖ్య ప్రణీత రసభస్మయోగ రత్నాకరే ప్రథమోధ్యాయస్సమాప్తః.

సంపూర్ణము.